
మంచిర్యాల టౌన్ : ఎల్ఐసీ కాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు


సీసీసీనస్పూర్ : నాగార్జునకాలనీ సింగరేణి వాడల్లో ప్రచారం చేస్తున్న మహిళలు


దండేపల్లి : నెల్కివెంకటాపూర్‌లో మాట్లాడుతున్న దివాకర్‌రావు

# ఆలోచించి ఓటు వేయండి

- కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మద్దు
- ఓటర్లను అభ్యర్థించిన ఎమ్మెల్యే దివాకర్‌రావు


సీసీసీనస్పూర్ : విలేజ్‌నస్పూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, నవంబర్ 27: ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటర్లంతా ఒక్క క్షణం ఆలోచించి ఓటు వేయాలని మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కోరారు. సోమవారం మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు ఎల్ఐసీ కాలనీలో ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మంచిర్యాల పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఇతర పట్టణాలు, గ్రామాలను శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేశానని, మళ్లీ అవకాశం ఇస్తే మరింతగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఇతర పార్టీల నాయకులకు ఓట్లు వేస్తే ఏమీ ఉపయోగం ఉండదని, రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతున్నారని, అందుచేతనే ఇక్కడ తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గరిగంటి సరోజ, నాయకులు గరిగంటి కొమురయ్య, బింగి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిక**

లక్షెట్టిపేట, నవంబర్ 27: మండలంలోని అంకతపల్లి గ్రామానికి చెంది బీజేవైఎం మండల కార్యదర్శి బత్తుల నరేశ్‌తో పాటు మరో పది మంది యువకులు సోమవారం బీఆర్ఎస్ చేరారు. వారికి ఎమ్మెల్యే దివాకర్‌రావు కండువా కప్పిం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, ఉపాధ్యక్షుడు అంకతి రమేశ్, కౌన్సిలర్ ఓరుగంటి శ్రీకాంత్, మాజీ సర్పంచ్‌లు బియ్యాల సుధాకర్, బాకం లచ్చన్న, నాయకులు పెరిక శ్రీనివాస్, సుధాకర్, కారుకూరి తిరుపతి, మేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి**

సీసీసీ నస్పూర్, నవంబర్ 27: నస్పూర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు ప్రజలను కోరారు. సోమవారం విలేజ్‌నస్పూర్‌లో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ కొత్త మున్సిపాలిటీ నస్పూర్‌కు కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశామని, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఇక్కడే నిర్మించి ఈ ప్రాంతానికి కొత్త కళను తీసుకువచ్చినట్లు చెప్పారు. జిల్లాలోనే నస్పూర్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేశామని, అక్కడక్కడ మిగిలి ఉన్న పనులను ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామన్నారు. వరద ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చేయడానికి గోదావరిపై కరకట్టను నిర్మించడానికి సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్‌కు ఓటు వేస్తే నియోజకవర్గంలో దాడులు, భూకబ్జాలు పెరిగిపోతాయని అన్నారు. పట్టణ ప్రజలంతా ఆలోచించి అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, మాజీ సర్పంచ్ వేల్పుల రాజేశ్, నాయకులు జాబ్రిగౌస్, గర్శె భీమయ్య, కొయ్యల రమేశ్, ముస్త్యాల శ్రీదేవిరమేశ్, తదితరులు పాల్గొన్నారు.


లక్షెట్టిపేట : నరేశ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దివాకర్‌రావు

**అండగా ఉంటా...ఆదరించండి...**

**-బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దివాకర్‌రావు.**

**-దండేపల్లిలో భారీగా తరలివచ్చిన ప్రజలు**

దండేపల్లి, నవంబర్27: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆదరించాలని, మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. దండేపల్లి మండలంలోని నెల్కివెంకటాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ సర్కారు చేసిన మేలును ఎప్పటికీ మరువవద్దన్నారు. మోసపోయి ఇతర పార్టీలకు ఓటేస్తే 5 సంవత్సరాలు ఇబ్బందులు పడతామన్నారు. ఆలోచించి ఓటు వేయాలన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదే అన్నారు. గ్రామాలను కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. మరోసారి మీరు ఆశీర్వదిస్తే గ్యాస్ సిలిండర్ రూ.400కే ఇస్తామని, గృహలక్ష్మి పథకం కింద నిరుపేదలకు ప్రతినెలా రూ.3వేల పింఛన్ అందిస్తామన్నారు.అంతకుముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తల నృత్యాలు జోష్ నింపాయి. ఈ కార్యక్రమంలో నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్, యువనాయకులు విజిత్‌రావు, వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

**నస్పూర్‌లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం**

సీసీసీ నస్పూర్, నవంబర్ 27: సీసీసీ నస్పూర్ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలతో కలిసి నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఓ వైపు సింగరేణి కార్మిక వాడలు, మరోవైపు కార్మికేతర నివాస ప్రాంతాల్లో తిరుగుతూ ఇప్పటి వరకు చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈవీఎం నమూనా బ్యాలెట్‌ను ప్రజలకు చూపిస్తూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా వార్డుల ఇన్‌చార్జులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**గూడెంలో ఎమ్మెల్యే పూజలు**


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

దండేపల్లి, నవంబర్27:కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని దండేపల్లి మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో సత్యదేవున్ని మంచిర్యాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు, స్థానిక నాయకులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## నియమావళిని పాటించాలి

నస్పూర్, నవంబర్ 27 : రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో డీసీపీ సుధీర్‌రాంనాద్‌కేకన్, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌తో కలిసి రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రానికి వంద మీటర్లలోపు ప్రచారాలు చేయవద్దన్నారు. 72 గంటల వ్యవధిలో ప్రలోభ పెట్టే అంశాలకు సంబంధించి ఏమైనా లభించినట్లయితే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరుగుతుందన్నారు.

**మీడియా ప్రతినిధులు నిబంధనలు పాటించాలి**

ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 30న పోలింగ్, డిసెంబరు 3న కౌంటింగ్ ఉన్న దృష్ట్యా ప్రింట్, ఎలక్ట్రానిక్ ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో సీపీ రెమా రాజేశ్వరి, డీసీపీ సుధీర్‌రాంనాథ్ కేకన్‌తో కలిసి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున ఓటింగ్ ప్రక్రియ ముగిసే 48 గంటల ముందునుంచి ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అంశాలపై ప్రచారం చేసే వారిపై చర్యలు తప్పవన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

**ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయాలి**

నస్పూర్, నవంబర్ 27 : ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైనచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ సమయానికి ముందు 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాహుల్, మోతీలాల్, రిటర్నింగ్ అధికారి రాములు, అధికారులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- ఆదరించి..ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా
- ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్


రాంపూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్‌కు స్వాగతంపలుకుతున్నగ్రామస్తులు


రోటిగూడలో..

జన్నారం, నవంబర్ 27 :ఖానాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని రాంపూర్, తిమ్మాపూర్, తపాలాపూర్, సింగరాయపేట, మల్యాల, మహ్మదాబాద్, రోటిగూడ, చింతగూడ, ధర్మారం, రేండ్లగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు, మహిళలు మంగళహారతులతో డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్టీ నియోజవర్గమైన ఖానాపూర్‌ను ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ దత్తత తీసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు వేలాది నిధులను అందించనున్నారు. నేను ఎప్పటి మీవెంటే ఉంటూ గ్రామాల్లోని సమస్యలను తెలుసుకున్ని అన్నింటిని పరిష్కరిస్తాననని తెలిపారు. నా ప్రాణం ఉన్నంతవరకు నియోజకవర్గం ప్రజల కోసం పని చేస్తానని తెలిపారు. మళ్లీ బీఆర్ఎస్ గెలుస్తున్నదని, సీఎంగా కేసీఆర్ అవుతున్నారని, ఇక్కడ కూడా బీఆర్ఎస్‌కు మద్దతుగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐడీసీ చైర్మన్ సముద్రాల వేణుగోపాలాచారి, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి దండె విఠల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సీపతి పద్మ, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, సింగిల్ విండో చైర్మన్లు శీలం రమేశ్, నాసాని రాజన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్ర రాజారాంరెడ్డి, మాజీ చైర్మన్ సీపతి బుచ్చన్న, సర్పంచ్‌లు జక్కు భూమేశ్, ఏ సులోచన, రవి, నైనాల తిరుపతి, జాడి శంకర్, మల్క లక్ష్మణ్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్,వైస్ ఎంపీపీ సుతారి వినయ్, బోర్లకుంట ప్రభుదాస్, అల్ల నరేశ్, శెట్‌పెల్లి గంగన్న తదితరులు పాల్గొన్నారు.